ప్రజాశక్తి
మంగళవారం 14 నవంబర్ 2023
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మింగేసిన మున్నేరు

- ఈతకు వెళ్లిన ఐదుగురు యువకులు
- ముగ్గురు మృతి
- ఇద్దరి పరిస్థితి విషమం
- ఐతవరంలో విషాదఛాయలు

నందిగామ ప్రభుత్వాసుపత్రి వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

వినీష్ గణేష్ సంతోష్

మున్నేరులో నుంచి మృతదేహాలను బయటకు తీస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-కంచికచర్ల, నందిగామ

ఉద్యోగాలు, చదువుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారంతా దీపావళి కావడంతో సొంత గ్రామానికి వచ్చారు... మిత్రులను కలిశారు... పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సరదాగా జరుపుకున్న ఆ యువకుల కుటుంబాల్లో ఈత సరదా విషాదాన్ని మిగిల్చింది. మున్నేరులో ఇసుక కోసం తీసిన గుంతల్లో లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ముగ్గురు మృతిచెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. యువకుల మృతితో ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఐతవరం గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులు సోమవారం మున్నేరు వద్దకు వెళ్లారు. వీరిలో ఐదుగురు పాత లోలెవల్ రోడ్డు వద్ద నీటి పాయ వద్ద ఈతకు దిగారు. తెలంగాణ ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాలకు గత రెండు రోజులుగా మున్నేరులో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఇసుక కోసం తీసిన గుంతల్లో యువకులు కూరుకుపోయారు.

మృతదేహంపై రోధిస్తున్న సంతోష్ తండ్రి రమేష్

యువకుల కేకలతో చుట్టుపక్కల ఉన్న కాపరులు వచ్చి వారిని కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే డాని వినీష్ (17), జి.సంతోష్‌కుమార్ (24), యడవల్లి గణేష్ (29) మృతిచెందారు. రవి, సిద్ధుల పరిస్థితి విషమంగా ఉండటంతో నందిగామ ఆసుపత్రికి ఆ తరువాత మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు (మిగతా 6లో)

మున్నేరులో మృత్యుఘోష

6లో ▲

పార్కింగ్ దోపిడీ

- మాల్స్‌లో టూవీలర్‌కు రూ.20, ఫోర్ వీలర్‌కు రూ.40 వసూలు
- ఉచిత సౌకర్యం కల్పించాలని హైకోర్టు ఆదేశాలు
- అమల్లో వీఎంసి, జిల్లా యంత్రాంగం వైఫల్యం

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

విజయవాడ నగరంలో బడా షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లు పార్కింగ్ దోపిడీకి పాల్పడుతున్నాయి. వినోదం, కొనుగోలు కోసం వెళ్తున్న వినియోగదారుల నుంచి ముక్కుపిండి పార్కింగ్ రుసుము వసూలు చేస్తున్నాయి. పలుమార్లు యాజమాన్యాలకు కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా వారి తీరు మాత్రం మారడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వసూళ్లు

నగరంలో షాపింగ్ మాల్స్, సినీప్లెక్స్‌లు పదుల సంఖ్యలో ఉన్నాయి. వేలాది మంది నిత్యం వీటిని సందర్శిస్తూ ఉంటారు. అయితే వాహనాలు ఉన్న వారికి ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి. కానీ టూ వీలర్‌కు రూ.20, ఫోర్ వీలర్‌కు రూ.40 చొప్పున వసూలు చేస్తున్నారు. దానికి కూడా టైమ్ బాండ్ విధిస్తున్నారు. నాలుగు గంటలలోపు అయితే అదే రుసుం వర్తిస్తుంది, అంత కంటే సమయం మించితే అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.

కోర్టు ఆదేశాలు

షాపింగ్ మాల్స్, సినీప్లెక్స్‌లలో వినియోగదారుల నుంచి ఎలాంటి పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని 2107 మార్చిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వినియోగదారులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ఆర్డర్ జారీ చేసింది. ఆ మేరకు నాటి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మోహన్‌రావు తీర్పు వెలువరించారు. వినియోగదారుల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు అనేది చట్ట విరుద్ధమైనదిని వ్యాఖ్యానించారు.

యాజమాన్యానికి జరిమానా

చట్ట విరుద్దంగా వ్యవహరిస్తున్న మాల్స్‌పై కన్‌జ్యూమర్ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్కింగ్ ఫీజుపై గత వారం జరిమానా విధించింది. ఆర్.అజయ్‌కృష్ణ అనే వినియోగదారుడు 2021 మార్చి 22న ఒక మాల్‌ను సందర్శించారు. ఆయన ద్విచక్ర వాహనానికి రూ.20 పార్కింగ్ (మిగతా 6లో)

క్వాడ్రాంగ్యులర్ వన్డే క్రికెట్ పోటీల్లో

ఇండియా-ఎ, బి జట్లు శుభారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

బిసిసిఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) పర్యవేక్షణలో అండర్-10 క్వాడ్రాంగ్యులర్ వన్డే క్రికెట్ మ్యాచ్‌లు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. తొలిమ్యాచ్ మూలపాడులోని ఎసిఎ క్రికెట్ గ్రౌండ్‌లో ఇండియా-బి, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇండియా- బి జట్టు ఏడు వికెట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. దీనితో 43.1 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి ఇంగ్లాండ్ జట్టు 201 పరుగులు చేసింది. జట్టులోని బెంకెస్టిన్ 67 బంతుల్లో 69 పరుగులు మూడు సిక్సర్లు, నాలుగు బౌండరీల సహాయంతో చేశాడు. ఇండియా బి బౌలర్లు జయంత్ గోయట్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 202 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా-బి జట్టు 26.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి విజయం సాధించింది. జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రుద్ర మయూర్ పాటిల్ 77 బంతుల్లో 11 బౌండరీలు, రెండు సిక్సర్ల సహాయంతో 90 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్య 43 బంతుల్లో మూడు సిక్సర్లు, ఆరు బౌండరీల సహాయంతో 53 పరుగులు చేశారు.

బంగ్లాదేశ్‌పై ఇండియా-ఎ జట్టు విజయం

మరో మ్యాచ్ ఇండియా-ఎ, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇండియా-ఎ జట్టు తొమ్మిది వికెట్ల ఆధిక్యతతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బంగ్లాలదేశ్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్/ జట్టు 37.1 ఓవర్లలో 159 పరుగులు అంతా అవుటయ్యారు. జట్టులోని బ్యాట్స్‌మెన్ అరిఫుల్ ఇస్లామ్ 57 బంతుల్లో 43 పరుగులు, మహ్మత్ షిహాబ్ 53 బంతుల్లో 32 పరుగులు, అమీన్ 31 బంతుల్లో 23 పరుగులు చేశారు. ఇండియా-ఎ బౌలర్లు నమన్ తివారి 33 పరుగులిచ్చి ఐదు వికెట్లు, ముషీర్ ఖాన్ 25 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా-ఎ జట్టు 29.4 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 163 పరుగలు చేసి విజయం సాధించింది. జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ ఆదర్ష్ సింగ్ 75 బంతుల్లో ఏడు బౌండరీల సహాయంతో 67 పరుగులు, ఎ.కులకర్ణి 93 బంతుల్లో 77 పరుగులు చేశారు. బంగ్లా దేశ్ బౌలర్ రెహమాన్ రబ్బీ ఒక వికెట్ తీసుకున్నాడు. దీనితో ఇండియా-ఎ జట్టుకు, ఇండియా-బి జట్టుకు చెరో రెండు పాయింట్లు లభించాయి.

మట్టి అక్రమ తవ్వకాలపై ఉమా ఫిర్యాదు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఉమా

ప్రజాశక్తి - మైలవరం : మట్టి అక్రమ రవాణా దారులపై మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు సోమవారం మైలవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుల్లూరు గ్రామంలో అధికార పార్టీకి చెందిన నాయకులు మూడు కోట్ల రూపాయల మట్టిని నిలువ చేశారని ఆ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తుంటే రెండు రోజుల క్రితం గ్రామస్తులు మట్టి లారీలను పోలీసులకు పట్టిస్తే కేసు నమోదు చేయకుండా లారీలను వదిలివేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తున్నారని, ఫిర్యాదు చేస్తే విచారణ చేస్తామని పోలీసులు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఒక ఛాన్స్ పేరుతో ఎమ్మెల్యేగా గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్, ఆయన అనుచరులు ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డిపై కేసు నమోదు చేయాలన్నారు. మట్టి, ఇసుక, గంజాయి, మద్యంను ఎమ్మెల్యే అనుచరులు యథేచ్ఛగా కొనసాగిస్తున్న పోలీసుల నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉమా వెంటట ఎఎంసి మాజీ చైర్మన్ వజ్రాల కుమార్ రెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

15న దుర్గమ్మకు గాజుల అలంకారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : లోక కళ్యాణార్థం శ్రీ శోభకృత్ నామ సంవత్సర వైదిక కమిటీ సూచనలు పురస్కరించుకొని కార్తీక శుద్ధ విదియ 15వ తేదీ బుధవారం శ్రీ అమ్మవారికి గాజుల అలంకారం వేడుక అత్యంత వైభవోపేతంగా దేవస్థానంలో నిర్వహించేందుకు దైవజ్ఞులు నిర్ణయించారు. శ్రీ అమ్మవారికి, దేవాలయ పరిసర ప్రాంగణాలు గాజులతో అలంకరించనున్నట్లు ఆలయ అధికారులు సోమవారం తెలిపారు. అవసరమైన ఏర్పాట్లు వివిధ వైదిక కార్యక్రమాలు దిశాపూర్వకంగా నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.

జగనన్న ప్రగతి పథం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

జగనన్న ప్రగతి పథం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక బ్రాహ్మణ వీధిలో గల మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఐటి విభాగం అధ్వర్యంలో ఈ నెల 18న సాయంత్రం 4 గంటలకు విజయవాడలో జరగనున్న జగనన్న ప్రగతి పథం ర్యాలీ పోస్టర్‌ను మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ఐటి విభాగం అధ్వర్యంలో గత టిడిపి హయాంలో జరిగిన పాలనకు ప్రస్తుత జగనన్న హయాంలో జరిగిన పాలన మధ్య తేడాను ప్రజలకు తెలియచేసేందుకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి వింగ్ కో-ఆర్డినేటర్ వేములకొండ తిరుపతిరావు, ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగం అధ్యక్షులు నల్లమోతు ప్రసన్న బోస్, పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరి విజయవంతం చేయాలని ప్రచారాలు

వత్సవాయిలో...

చంద్రర్లపాడులో..

నందిగామలో...

జగ్గయ్యపేటలో...

మైలవరంలో...

ప్రజాశక్తి - చంద్రర్లపాడు: ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ విజయవాడలో ఈనెల 15న జరగనున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో బైక్ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కెవిపిఎస్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.కె.హుస్సాన్, కౌలు రైతు సంఘం నాయకులు సందిపోగు లింగయ్య, ఉద్దండుసాహెబ్, అరిగెల చిన్న శ్రీనివాసరావు, నాగరాజు, కస్తాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి :** మండలంలోని కన్నెవేడు గ్రామంలో నవంబర్ 15 విజయవాడలో జరుగు సిపిఎం ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ యాత్రలో మండల కమిటీ సభ్యులు రాయల సుదర్శన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరిచే రత్నబాబు, వెంకట సూర్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** ప్రజా రక్షణ భేరి సభ జయప్రదం చేయాలని నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సభకు సిపిఎం సభ్యులు, సానుభూతిపరులు రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్ ,కమ్మవారిపాలెం శాఖ కార్యదర్శి కట్టెకల సురేష్, బుగ్గినేని భాస్కరరావు, లోకేశం, కటారపు రాయప్ప, చంద్ర సుబ్బారావు పాల్గొన్నారు. **మైలవరం :** సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వజ్రాల వెంకటరెడ్డి మండల నాయకులు సి హెచ్.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ప్రజ రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని రామచంద్రుని పేట గ్రామంలో సోమవారం సిపిఎం పార్టీ ప్రజ రక్షణ భేరి బహిరంగ సభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుక్క జయరాజు, సుక్కా యాకోబు, నూకపొంగు రవి, జుజ్జువరపు జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో దీపాలంకరణ

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో అర్చకులు సహజ సిద్ధమైన దీపాలంకరణ మహోత్సవం నిర్వహించారు. ఆలయం లోని నిత్య కళ్యాణ మండపంలో త్రిశూలం, శంఖుచక్రాలు, ఢమరుకం ఓంకారం లాంటి దీపాలంకరణ మహోత్సవం వైభవంగా తీర్చి దిద్దారు. లక్ష్మి దేవి పూజలు కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే మండల కేంద్రం, వివిధ గ్రామాల్లోని పలు ఆలయాలను వివిధ రకాల దీపాలతో అలంకరించారు. యువతి, యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వారి వారి గృహాల్లో దీపాలు వెలిగించి టపాసులు కాల్చారు.

నూతన డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ పరిధిలో జెఆర్‌సి కాలేజీ దగ్గరలో నిర్మిస్తున్న నూతన డ్రైన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. 10వ వార్డులో జెఆర్‌సి కాలేజీ వద్ద ఉన్న ఈ సమస్యపై పత్రికలలో, సోషల్ మీడియాల ద్వారా వైరల్ అవుతున్న నేపథ్యంలో పరిష్కార చర్యలు తీసుకున్నారు. సుమారు 3.5 లక్షల వ్యయంతో ఈ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్లు లేని ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలలో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్లకు తెలిపారు. ఎప్పటికప్పుడు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను వాటి నాణ్యతలను పరీక్షించాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైసిపి నాయకులు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

నందిగామలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మైలవరం : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు మైలవరం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జె.నాగార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వం, రంగవల్లి తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు. **జగ్గయ్యపేట :** ఈ నెల 14 నుండి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ పాలకురాలు ఏ ప్రభ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14 శతక పద్యాలు, 15న గన్ని బ్యాగ్, 16న చిత్ర లేఖనం, 17న వ్యాసరచన, డిబేటు, 19న ముగ్గులపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటలకు సాహిత్య కార్యక్రమాలుంటాయన్నారు. **నందిగామ :** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. గ్రంథాలయ ట్రేడర్స్‌తో ప్రారంభించారు. 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని నందిగామ గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలీ తెలిపారు. గ్రంథాలయంలో వివిధ ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు.

నేడు ఆకాశవాణిలో రఘునందన్ కవితలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, ఎన్టీఆర్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి రేపాక రఘునందన్ రచించిన కవితలను విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో మంగళవారం ప్రచారం కానున్నాయి. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి 8 గంటలకు ప్రసారం చేయనున్నట్లు రఘునందన్ తెలిపారు. గతంలో కూడా వివిధ సందర్భాల్లో తాను రచించిన కవితలు, కథలు, వ్యాసాలు ఆకాశవాణిలో ప్రసారం అయ్యాయన్నారు. ఈ సందర్భంగా తిరువూరు సాహితీ మిత్రులు రఘునందన్‌కు అభినందనలు తెలిపారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి వత్సవాయి : ప్రతి రైతూ రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు చేయించుకోవాలని భరోసా కేంద్రం అధికారి భవాని అన్నారు మక్క పేటలో గ్రామ సచివాలయంలో 2023 సంవత్సరం ఖరీదుకు సంబంధించి ఈ కార్డ్ యాప్ తెలిపేందుకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన గ్రామంలో రైతులు పంట నమోదు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం ద్వారా పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. 1500 మంది రైతులు పంట నమోదు చేయించుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రభుత్వం నుంచి వచ్చే వచ్చే ప్రతి పథకానికి పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు ఉపయోగపడతాయని అన్నారు. విహెచ్ఎ పావని రైతులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డు సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై సోమవారం రాత్రి మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో కళా బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు, ప్రతి ఒక్కరు పొదుపు ఖాతా తెరవాలని, ఈ ఖాతా కలిగి ఉండటం వల్ల అనేక లాభాలు పొందొచ్చని తెలిపారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన కిసాన్ క్రెడిట్ కార్డు, నగదు రహిత లావాదేవీలు ఎటిఎం రూపే, డెబిట్ కార్డ్ వాడకం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై కళాకారులు తమ పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మాయిరి వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ జిల్లా కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఎన్‌టిఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం సాయంత్రం నగరంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షులు జిడుగు రవీంద్రనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలైనా ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ అన్నింటిలో సమానంగా ఎదగలేకపోయారన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి తెలియ చేయాలనే ఉద్దేశంతో మండల స్థాయి, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కమిటీకి 300 మంది సభ్యులు ఉన్నారన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు ఎస్ఐ వి.కృష్ణబాబు ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పరిధిలోని ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో పాల ఉత్పత్తి కేంద్రం మండపంలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై కృష్ణ బాబు మాట్లాడుతూ డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, పరిమితికి మించి లోడ్లను వేయవద్దని, అనవసరంగా హారన్ మోగించ వద్దని, నియమ నిబంధనలు పాటించి తమకు సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న ఎస్ఐ కృష్ణబాబు

ప్రమాద బాధితులకు పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న తోట

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం లోని కోడూరుపాడు గ్రామంలో బాణసంచా పేలి తీవ్ర గాయాలకు గురైన బాధితులను ఆసుపత్రిలో సోమవారం వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య పరామర్శించారు. గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఆళ్ల భాను వారి సోదరి వెన్న బేబీ ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రస్తుతం వీరు విజయవాడ అను ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా తోట వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ జి రమేష్ ఎమ్ డి తో కలిసి చర్చించి అనంతరం, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఈ విషయాన్ని తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంశీ డాక్టర్స్ తో మాట్లాడటం జరిగింది. వారికి అందించే వైద్యంలో ఎక్కడ రాజీ పడవద్దని వంశీ డాక్టర్స్ కు తెలిపారు. భాను బేబీలకు ఆర్థికంగా అండగా ఉంటామని వంశీ తోటకి తెలిపారు. అనంతరం తోట వారి కుటుంబ సభ్యులను కలిసి భయపడద్దని ధైర్యంగా ఉండమని మీకు అన్ని విధాలుగా ఎమ్మెల్యే వంశీ అండగా ఉంటాను భరోసా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు గాంధీ క్షేత్రంలో బాలల దినోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు కమిటీ నిర్వాహకులు ఘంట్రాజు లంకమ్మ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివిసీమ బాలానంద సంఘం గ్రామీణ యువజన వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో బాలభారతి అర్చన నత్యాలయ వారి ఆధ్వర్యంలో చిన్నారులచే భారతి విజయం సంగీత సాహిత్య నత్య రూపక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. అనంతరం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా బాలభారతి పరిషత్ ఆవిష్కరణ ఇటీవల జల క్రీడలలో దివిసీమ నుండి జాతీయస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన చిన్నారులను సత్కరించడం జరుగుతుందని లంకమ్మ ప్రసాద్ తెలిపారు.

శ్రీధర్ ను అభినందిస్తున్న నాయకులు

జాస్తి శ్రీధర్‌కు అభినందన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామపంచాయతీ ఒకటవ వార్డు మెంబర్ గా ఎన్నికైన జాస్తి శ్రీధర్ ను మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు రహంతుల్లా, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్స్ సభ్యులు ఎంఎంకె అబుల్ కలాం అభినందించారు. కేసరపల్లి లో మంగళవారం శ్రీధర్ ను కలసి పూలమాలలు వేసి స్వీట్స్ తినిపించారు. మేజర్ పంచాయతీలో వార్డు మెంబర్ గా గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పంచాయతీలో ప్రజలకు సేవలు అందించి మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి. బసవరావు, కిల్లా రాంప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

సమస్యలపై రాజీలేని పోరాటం : యుటిఎఫ్

నాగాయలంక మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న యుటిఎఫ్ సంస్థ రాష్ట్రంలోని అగ్రగామిగా ఉందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేపే ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం నాగాయలంక మండలం యుటిఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షుడు తెనాలి శ్రీనుబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి కనకా రావు జిల్లా కార్యదర్శిలు బిజీ గోపాలకష్ణ ఎల్ సుభాషిని వివిధ మండల శాఖల అధ్యక్ష కార్యదర్శుల తోపాటు నూతనంగా ఏర్పాటు చేసిన యూటీఎఫ్ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులుగా పద్యాల రఘు రామయ్య, అధ్యక్షులుగా తెనాలి శ్రీను బాబు, సహాధ్య క్షులుగా పీత వీర వెంకటేశ్వరరావు, సహాధ్యక్షురాలిగా మండల నాంచారమ్మ, ప్రధాన కార్యదర్శిగా బండ్రెడ్డి సాంబశివరావు, కోశాధికారిగా మద్ది మురళి, ఆడిటర్ గా కాట్రగడ్డ నాగేశ్వరరావు, ఆఫీస్ ఇంచార్జిగా సభ్యనేని సురేష్‌బాబులను ఎన్నుకున్నారు.

జర్నలిస్ట్ చంద్ర మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల ఆర్థిక బాధలతో ఆత్మహత్యకు పాల్పడ్డ సిటీ కేబుల్ జర్నలిస్ట్ కల్లేపల్లి చంద్ర మతి పట్ల జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నిబద్ధతతో ప్రజల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లే చంద్ర బలవంత మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మీడియా మిత్రుల పాత్ర సమాజంలో చాలా కీలకమైనదని ఎండనక వాననక ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకువస్తూ అనేక సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నారన్నారు. వారి బాధలను గుండెల్లో దాచుకొని పైకి నవ్వుతూ కనిపిస్తూ చాలా కష్టాలు అనుభవిస్తున్నారని ఇందుకు ఉదాహరణ చంద్ర అన్నారు. చనిపోయే ముందు ఆయన వాసిన లేక కన్నీళ్లు తెప్పిస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మీడియా మిత్రులకు కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మిత్రులు మోహన్ కృష్ణ ద్వారా రూ 5 వేల ఆర్థిక సహాయాన్ని వేణుగోపాల్ పంపించారు.

వేణుగోపాల్ అందజేసిన నగదును పిల్లలకు అందిస్తున్న మోహనకష్ణ

అనుమానాస్పదస్థితిలో గృహిణి మృతి

మృతురాలు గాయత్రి

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడి లో సోమవారం శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామ లింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో అర్చకుని భార్య అనుమానాస్పద మతి కలకలం రేకెత్తించింది. మతురాలి తల్లిదండ్రులు తమ కుమార్తెను ఆమెభర్త, కుటుంబ సభ్యులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ మతదేహం వద్ద కన్నీరుమున్నీరుగా విలపించారు. పెదపూడి కోదండ రామాలయం, పెదపూడి సంపత్ గణపతి దేవాలయంలో అర్చకుని గా పనిచేస్తున్న పెనుమూడి స్వాతికిరణ్ భార్య గాయత్రి (26) ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగు చూసింది. పెనుమూడి స్వాతికిరణ్ కు 2017 సంవత్సరం ఫిబ్రవరి 5వ తారీఖు పల్నాడుజిల్లా సత్తెనపల్లి సమీపంలోని తాళ్లూరు గ్రామానికి చెందిన పొత్తూరి మల్లేశ్వరరావు కుమార్తె గాయత్రితో వివాహమైంది. వీరికి ఆరు సంవత్సరాల కుమార్తె కారుణ్యబాల, నాలుగు సంవత్సరాల కుమారుడు ప్రణవ్, మరో కుమారుడు మానస్ (సంవత్సరన్నర) పిల్లలు ఉన్నారు. వివాహానంతరం తమ కుమార్తె గాయత్రిని ఆమె భర్త స్వాతికిరణ్, అత్తమామలు లలితాంబ, బాబూరావులు తరచూ అధికవరకట్నంకోసం వేధిస్తున్నారని మతురాలి తండ్రి మల్లేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని గుడివాడ డిఎస్పి పి. శ్రీకాంత్, పామర్రు సీఐ వి.సుభాకర్, ఎస్ఐ సందీప్ పరిశీలించి వివరాలు సేకరించారు. మతురాలి భర్త, అత్తమామలను పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు.

పొలాలను కాపాడాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం గుండుపాలెం గ్రామంలో రైతులు ధర్నా సోమవారం ప్రధాన రహదారి పై ధర్నా నిర్వహించారు. మచిలీపట్నం బందరుకోట కు చెందిన సుమారు వందకు పైగా గేదలు ఆదివారం రాత్రి తమ పంటపొల పై పడి పంటలను నాశనం చేసాయని తెలిపారు. ఉదయం ఆ గేదెలను గ్రామంలో బందించామని విషయం తాలూకా పోలీసులకు, అధికారులకు తెలియజేసిన స్పందించక పోవడం తో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు అరకొరా సాగునీటి తో పంటలను కాపాడుకున్నామని, నోటికొచ్చిన పంటను ఇప్పుడు గేదెల పాలు చేయాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. విషయం తెలుసుకున్న తాలూకా ఎస్ ఐ సత్యనారాయణ సంఘటన స్థలానికి తమ సిబ్బంది చేరుకొని గేదెల వల్ల దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు. సంబంధిత గేదెల యాజమానుల పై చర్యలు తీసుకోని న్యాయం చేస్తామని రైతులకు తెలియజేసి ధర్నాను విరమింపజేశారు.

మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల అభివద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నవంబర్ 22 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి, సాలెంపాలెం, వేణుగోపాలపురం గ్రామాలలో మత్స్యకారుల చైతన్య సదస్సులు నిర్వహించారు. ఆర్థిక లేమితో నిరుపయోగంగా ఉన్న మత్స్యకార సహకార సంఘాలకు ఆర్థిక పరిపుష్టిత కల్పించాలన్నారు. సంఘం నాయకులు నాగిడి తాతారావు, కర్రి కష్ణమూర్తి, లంకే శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి బడ్జెట్లో వెయ్య కోట్లు కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గ్రామాలలోని పలువురు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

9న మహాసభలను జయప్రదం చేయండి : ఐసిఇయు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : డిసెంబర్ 9న బాపట్ల లో జరిగే ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్" మచిలీపట్నం డివిజన్ 55వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ఎడివిజన్ మహాసభ నేపథ్యాన్ని వివరించారు. రిక్రూట్మెంట్, వేతన సవరణ వంటి డిమాండ్స్ పాటుగా ఇన్సూరెన్స్ రంగంలో జరుగుతున్న సమకాలీన పరిస్థితులు, పరిణామాలను, ఎల్ఐసిలో ప్రభుత్వరంగ వాటాల ఉపసంహరణ నిర్ణయం అనంతర పరిణామాలు, జీవిత బీమా జాతీయీకరణ చట్టానికి సవరణలు వంటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాట కార్యాచరణ వంటి అంశాలను ఈ మహాసభలో నిర్ణయిస్తారని పేర్కొన్నారు. 5 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ఇన్సూరెన్స్ ఉద్యోగులు పాల్గొంటున్న ఈ ఎమహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ అధ్యక్షులు జె. సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవటం, అధిక ధరలను అరికట్టడం, నిరుద్యోగితను తగ్గించడం వంటి వివిధ అంశాలను చర్చించి తీర్మానాలను ఆమోదించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, వి. ఆర్.ఎన్. ఠాగూర్, ఎమ్. రామాంజ నేయులు, వై, స్వామినాథ్. బి. శ్రీనివాస ఎరావు, ఎస్.వి. రత్నారావు, ఎ. శ్రీనివాస్, బిహెచ్. మాధుర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

అన్నదానం చేస్తున్న కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వర్గీయ కళ్లే లలిత జ్ఞాపకార్థం కుటుంబీకులు సోమవారం అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా కళ్లే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్లే సీతా మహాలక్ష్మి, కళ్ళే జయదుర్గ మాట్లాడుతూ 20 నెలలు నుండి ప్రతి నెల 12న పేదలకు సింగ్‌నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు, సభ్యులు స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముప్వూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వెలంపల్లికి వెండి కిరీటంతో సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరాల కులస్తులను రాష్ట్రవ్యాప్తంగా బిసీల్లో చేర్చేందుకు కృషిచేసిన పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావును వెండి కిరీటధారణతో నగరనాడు రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు. విజయవాడ కొత్తపేటలోని శ్రీనన్న దళం కార్యాలయంవద్ద శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అక్కడ నుండి బైక్‌ర్యాలీగా బయలుదేరి వెలంపల్లిని ఆయన గహంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర నాడు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పోతిన వరప్రకాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇద్దిపిల్లి పవన్ కుమార్, శ్రీశైలం నగరాల అన్నసత్రం అభివద్ధి కమిటీ సభ్యులు బాయన శేఖర్‌బాబు, పాత్రికేయులు ఇల్లిపిల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిన వరప్రకాష్ మాట్లాడుతూ నగరాల సామాజిక వర్గానికి జగన్ ప్రభుత్వంలో అనేక రకాల ప్రయోజనాలను కల్పించా రన్నారు. 2024 ఎన్నికల్లో వెలంపల్లి శ్రీనన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని అన్నారు. స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైసిపి కార్యాల యంలో పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాస రావును సోమవారం పలువురు నగరాల సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉన్న నగరాలను బీసీ-డి లుగా పరిగణించేందుకు రాష్ట్ర ప్రభ్యుత్వం జిఓ జారీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి. రావు, పిళ్ళా రవి, శీరం వెంకట్రావు, నగరాల నాయకులుపాల్గొన్నారు.

వెలంపల్లికి వెండికిరీట ధారణ చేస్తున్న వరప్రకాష్ తదితరులు

బాధిత కుటుంబానికి కృష్ణ సాయం

ఆర్థికసాయం అందిస్తున్న మైలవరపు కృష్ణ

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ కొండ ప్రాంతంలో కొత్త జగదీష్ (31) కుటుంబం నివాసం వుంటుంది. జగదీష్ పెయింటింగ్ కార్మి కుడిగా పనిచేసు కుంటూ జీవనం సాగిస్తుంటాడు. అనారోగ్యానికి గురైన జగదీష్ సోమవారం ఆకస్మికంగా మృతిచెందాడు. మతుడికి భార్య దేవి, ఇద్దరు పిల్లలు నిఖిల్ సాయి, జాన్విక ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తండ్రి, వైసిపి నాయకులు మైలవరపు కృష్ణ జగదీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి భార్య దేవికి రూ.ఐదువేలు అర్థిక సాయం అందజేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జగదీష్ చిన్న వయసులోనే మతి చెందడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం తరపున ఏదైనా సహాయం వచ్చేలా కృషిచేస్తానని కృష్ణ తెలిపారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రేమవిందు పేరుతో జరుగుతున్న అన్నదానానికి ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రెడ్డిగూడెం టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలతో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు సహకారం అందిస్తే ఆ సంస్థలు మరింతగా సేవలు చేయగలవని అన్నారు.

గ్రీన్‌టెక్ ఎన్విరో సొల్యూషన్ కంపెనీ మూసివేయాలని ధర్నా

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ కృష్ణబాబు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని రామచంద్రంపేట రోడ్‌లో గల గ్రీన్‌టెక్ ఎన్విరో సొల్యూషన్ కంపెనీ నుండి వస్తున్న కాలుష్యం వల్ల ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఈ కంపెనీకి వెళ్తున్న ట్యాంకర్ లారీని మండలంలోని షేర్ మహమ్మద్ పేట మోడల్ కాలనీ వాసులు, మహిళలు అడ్డుకుని ఆందోళన చేశారు. వీరికి సిపిఎం మద్దతుగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుండి వచ్చే వాసనతో ఇబ్బందులు పడుతున్నామని, గ్రామ సమీపంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఈ ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యం వల్ల గతంలో ఐదుగురు విద్యార్థులు అస్వస్థతతకు గురయ్యారని తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం కూడా చేయలేకపోతున్నారని, ఫ్యాక్టరీ సమీపంలోని భూగర్భ జలాలు సైతం కలుషితమై పోయాయని, ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న పంట పొలాల్లోకి కూలీలు పనులకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ ఫ్యాక్టరీని మూసివేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల నుండి వివిధ రూపాల్లో ఉద్యమం చేస్తున్నామని, ధర్నాలు, ర్యాలీలు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. కోవిడ్ సమయంలో సైతం ఫ్యాక్టరీని తొలగించాలని 3 వేల సంతకాలు సేకరించామని, వందలాదిమంది గ్రామస్తులతో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించామని తెలిపారు. మండల అభివద్ధి అధికారి, నందిగామ డిఆర్ఒ, సబ్ కలెక్టర్, కలెక్టర్‌లకు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం డిసెంబర్‌లో ఫ్యాక్టరీని తీసివేస్తామని చెప్పినప్పటికీ సరైన హామీ ఇవ్వలేదన్నారు. విషయం తెలుసుకున్న చిల్లకల్లు ఎస్సై కృష్ణబాబు తన సిబ్బందితో సంఘటన స్థలానికి వచ్చి గ్రామస్తులతో మాట్లాడారు. డిసెంబర్ 31 నాటికి ఫ్యాక్టరీని తొలగిస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం వారు చెప్తున్నారని, కార్మికులకు సైతం ఫ్యాక్టరీని తీసివేస్తున్నామని కార్మికులు వేరే పనిని చూసుకోవాలంటూ నోటీసులు ఇచ్చిందని నోటీసులు చూపించారు. ఎస్ఐ హామీ మేరకు గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, ఎస్.రామనాథం, షేక్ గౌస్‌మియా, దంతాల నరేంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కెబిఎన్‌లో దీపావళి సంబరాలు

కెబిఎన్ హాస్టల్‌లో దీపావళి సంబరాల్లో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల హాస్టల్ ప్రాంగణంలో దీపావళి సంబరాలను ఆదివారం సందడిగా నిర్వహించారు. కళాశాలలోని హాస్టల్ విద్యార్థులందరూ ఉదయం నుంచి రాత్రి వరకూ వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు. ఉదయం డాన్స్ పోటీలు, అంత్యాక్షరి, తంబోల, మ్యూజికల్ చైర్ వంటి వివిధ అంశాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ హడావుడి చేశారు. సాయంత్రం కళాశాల ప్రాంగణంలో దీపాలను ఏర్పాటు చేసి టపాసులను పేల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా ఉదయం వేడుకలను ప్రారంభించిన తూనికుంట్ల శ్రీనివాసు వివిధ అంశాల్లో విజేతలకు బహుమతులందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పొట్టిశ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధ్యక్షులు మోహన్‌రావు

15 నుండి హోమ్ గార్డెన్‌పై పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 30వ తేదీ వరకు హోం గార్డెన్ పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు మోహన్‌రావు తెలిపారు. లబ్బీపేట బృందావన్ కాలనీలోని రోజ్ సొసైటీ కార్యాలయంలో సోమవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్ గార్డెనింగ్ పోటీలు నాలుగు కేటగిరిలుగా జరుగుతాయన్నారు. బిగ్ గార్డెన్, స్మాల్ గార్డెన్స్, వెజిటబుల్ అండ్ ఫ్రూట్ గార్డెన్స్, బాల్కనీ అండ్ టెర్రస్ గార్డెన్‌లో మొత్తం నాలుగు కేటగిరిలలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో నగర వాసులతో పాటు చుట్టు పక్క ప్రాంతాల వారు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పోటీలలో ఔత్సాహికులు, మొక్కల ప్రేమికులు పాల్గొనవచ్చని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు వారి వివరాలను తమ అసోసియేషన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సెక్రటరీ పద్మప్రియ, డాక్టర్ సీతామహాలక్ష్మీ, విజయబాబు, ఛాయా, రత్నలక్ష్మి, పాల్గొన్నారు. వివరాలకు 81799 77017 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

అవగాహనతో మధుమేహం దూరం

నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం
రమేష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాకేష్ బొబ్బా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవంగా జరుపుకుంటాము. ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం సాధారణ ప్రజల్లో మధుమేహం గురించి, దానివలన కలిగే దీర్ఘకాలిక సమస్యల గురించి అవగాహన కల్పించడం. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ సంస్థ ఒక కొత్త థీమ్‌ను విడుదల చేస్తుంది. మధుమేహంతో బాధపడే వారు తీసుకోవాల్సిన జగ్రత్తల గురించి రమేష్ హాస్పిటల్ ఎండో క్రైనాలజిస్ట్ డాక్టరు రాకేష్ బొబ్బా తెలిపారు.

'మధుమేహం (షుగర్ వ్యాధి) ఒక హార్మోన్ సమస్య. ఇన్సులిన్ అనే హార్మోన్ క్లోమ గ్రంథి నుండి ఉత్పత్తి చేయబడుతుంది. ఈ ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి అవ్వనప్పుడు లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సరిగ్గా పని చేయనప్పుడు రక్తంలో ఉండే గ్లూకోస్ మన శరీరకణాల్లోకి ప్రవేశించలేదు. దాని ఫలితంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉండవలసిన దానికన్నా ఎక్కువగా ఉంటాయి దీనిని మధుమేహం అని అంటారు.

భారతదేశంలో సుమారు 10 కోట్ల మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు, అలాగే మరొక 13 కోట్ల మంది ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్నారు, రానున్న ఐదు సంవత్సరాలలో వీరిలో 50 శాతం మంది డయాబెటిస్ బారిన పడే అవకాశం ఉంది. మనదేశంలో ఉన్న మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి మధుమేహం నియంత్రణలో ఉండదు. దీని ఫలితంగా వీరు దీర్ఘకాలిక సమస్యలు అయిన హార్ట్ ఎటాక్, కిడ్నీ సమస్యలు, కంటి సమస్యలు, నరాల సమస్యలు, వంటి సమస్యలు బారిన పడే అవకాశం చాలా ఎక్కువ ఉంది. దీనికి గల ముఖ్య కారణం వీరిలో మధుమేహం గురించి అలాగే దాని వల్ల వచ్చే దీర్ఘకాలిక సమస్యల గురించి అవగాహన లేకపోవడమే.

ఎవరైతే ఊబ కాయంతో బాధపడు తున్నారో, కుటుంబ చరిత్రలో మధుమేహం కలిగి ఉంటారో అంటే తల్లిదండ్రులకు కానీ తోబుట్టువులకి షుగర్ వ్యాధి ఉంటుందో, ఎవరైతే కూర్చుని ఎక్కువ సేపు పని చేస్తారో, బి.పి ఉన్నవారు, అదేవిధంగా హై కొలెస్ట్రాల్ ఉన్నవారు, గుండె సమస్యలు ఉన్నవారు, 35 సంవత్సరాలు వయసు పైబడిన వారు కచ్చితంగా సంవత్సరానికి ఒకసారి షుగర్ పరీక్ష చేయించుకుంటే మంచిది.

దురదృష్టవశాత్తూ, భారతీయ జనాభాలో 70 శాతం కంటే ఎక్కువ మందిలో మధుమేహం నియంత్రణలో లేదు కాబట్టి, వారు గుండెపోటులు, మూత్రపిండాల వ్యాధి, నరాలవ్యాధి, అంధత్వం, కాలేయ వ్యాధి, పాదాల పూతల వంటి దీర్ఘకాలిక డయాబెటిక్ సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. కొంతమంది యుక్త వయస్కుల్లో కొత్తగా వచ్చిన మధుమేహాన్ని మందులు, ఆహారం, శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని తగ్గించడం ద్వారా నయం చేయవచ్చు.

షుగర్ వ్యాధి ఉన్న వారిలో సుమారు 20శాతం నుండి 40శాతం మందికి దీర్ఘ కాలిక మూత్రపిండాల వ్యాధి వస్తుంది. ఈ దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలను చూపించదు తీవ్ర దశకు చేరుకున్నప్పుడు మాత్రమే కొన్ని లక్షణాలను చూపిస్తుంది కాబట్టి మధుమేహం ఉన్నవారు క్రమం తప్పకుండా కిడ్నీ పరీక్షలను చేయించుకోవడం ఉత్తమం. షుగర్ వ్యాధి ఉన్నవారిలో కంటి నరాలు దెబ్బ తినటం, చూపు మందగించటం వంటివి జరుగుతాయి కాబట్టి ఎవరికైతే షుగర్ వ్యాధి ఉంటుందో వారు క్రమానుసారంగా కంటి పరీక్షలు చేయించుకుంటే మంచిది' అని తెలిపారు.

మధుమేహం ముఖ్యంగా 3 రకాలు :-

టైప్-1 డయాబెటిస్ : టైప్ 1 డయాబెటిస్ ఉన్నవారికి శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి అవ్వదు. వీరిలో రోగనిరోధక వ్యవస్థ ఇన్సులిన్ తయారు చేసే ప్యాంక్రియాస్‌లోని కణాలపై దాడి చేసి నాశనం చేస్తుంది. టైప్ 1 డయాబెటిస్ సాధారణంగా పిల్లలు మరియు యువకులలో ఎక్కువగా చూస్తాం. అయినప్పటికీ ఇది ఏ వయస్సులోనైనా కనిపిస్తుంది. టైప్ 1 మధుమేహం ఉన్నవారిలో ఇన్సులిన్ ఉత్పత్తి ఉండదు కాబట్టి ప్రతిరోజూ చక్కెర స్థాయిని బట్టి ఇన్సులిన్ తీసుకోవాల్సి ఉంటుంది. వారిలో మాత్రలు పని చేయవు కాబట్టి మాత్రలు వాడటం వారి ఆరోగ్యానికి మంచిది కాదు.

టైప్ - 2 డయాబెటిస్ : 2 డయాబెటిస్ లో మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి అవుతుంది కానీ అది మన శరీర అవసరాలకు సరిపడదు కాబట్టి దీనికి చికిత్సగా ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడం కోసం అలాగే ఇన్సులిన్ రెసిస్టెన్‌ను తగ్గించే మాత్రలను లేదా ఇన్సులిన్ వాడాల్సి ఉంటుంది. సాధారణంగా టైప్ 2 డయాబెటిస్‌ను మధుమేహం యొక్క కుటుంబ చరిత్రను కలిగి ఉన్నవారిలో, అధిక బరువు ఉన్నవారిలో, శారీరక శ్రమ లేని వారిలో ఎక్కువుగా గమనించవచ్చు.

3. గర్భధారణ మధుమేహం : గర్భధారణ సమయంలో కొంతమంది స్త్రీలలో గర్భధారణ మధుమేహం వస్తుంది. ఇది గర్భధారణ సమయంలో సుమారు 15 శాతం మహిళలను ప్రభావితం చేస్తుంది. చాలా సందర్భాలలో ఈ రకమైన మధుమేహం బిడ్డ పుట్టిన తర్వాత పోతుంది. అయితే గర్భధారణ మధుమేహం ఉన్నట్లయితే వీరు జీవితంలో తర్వాత టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ మధుమేహం ఉన్నవారు ఇన్సులిన్‌ను వాడటం ఉత్తమం. వీరిలో మాత్రలు వాడటం మంచిది కాదు ఇవి శిశువుపై ప్రభావం చూపుతాయి. కొంతమందిలో మెట్ఫార్మిన్ వంటి బేసిక్ మాత్రలు వాడవచ్చు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
మంగళవారం 14 నవంబర్ 2023

పేలిన టపాసుల ధరలు.. జనం జేబులకు చిల్లులు

ప్రజాశక్తి...గన్నవరం : గన్నవరంలో దీపావళి టపాసుల వ్యాపారం మూడు రోజుల్లో కోట్ల రూపాయల్లో జరిగిందని చెప్తున్నారు. హోల్ సేల్ దుకాణాల్లో రెండు ఉండగా గత నెల రోజుల్లో మూడు కోట్ల రూపాయలు వ్యాపారం చేశారని, పండుగ మూడు రోజులు వ్యాపారం చేసే దుకాణాలు 28 ఏర్పాటు చేయగా వాటిల్లో కోటి రూపాయల వరకు వ్యాపారం జరిగిందని తెలుస్తోంది. అయితే ఈసారి వ్యాపారుల ధరలు దెబ్బకు జనం జేబులకు పెద్ద చిల్లులు పడ్డాయని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. దీపావళి అంటే కుటుంబ సభ్యుల నడుమ సందడి సందడిగా పండగను జరపాలన్నది ప్రతి ఒక్కరీ ఆశ. అసలు బాణసంచా లేని దీపావళిని ఊహించగలమా... టపాసులు పేల్చకుండా ఉండగలమా.. కాని ప్రస్తుత టపాసుల ధర చూస్తుంటే ప్రజల గుండెల్లో బాంబులు పేలుతున్నాయి. అటు నిత్యావసర సరకుల ధరలను, ఇటు టపాసుల ధరలను చూస్తుంటే సామాన్యులు పండుగకు దూరంగా ఉండే పరిస్తితి. గతేడాది కంటే ఈ ఏడాది ధరలలో భారీ వ్యత్యాసం కనపడుతోంది. ప్రతి వస్తువు మీదా సుమారు 40 శాతం ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మార్కెట్టుకు వచ్చిన వినియోగదారులు ధరలను చూసి అవాక్కవుతున్నారు. ధరలు ఎందుకు పెరిగాయంటే.. అదే పెద్ద ప్రశ్న. బాణాసంచా వ్యాపారానికి లైసెన్స్ కావాలి. అందుకు సర్కారు ఫీజుతో పాటు అధికారులకు కప్పం కట్టాలని అంటున్నారు. అంతేనా ఫ్యామిలీ ప్యాక్లు అందించాల్సిందే. పెట్టుబడి. రవాణా ఖర్చులు, దుఖాణాలు, మామూళ్ల ఖర్చుకు మొత్తం రూ. ఐదు లక్షలు పెట్టుబడి పెడితే.. ఈసారి కనీసం ధరను రూ.40లకు పెంచితే రూ. 7 లక్షలు వస్తుందని తెలిపారు. అంటే రూ.2 లక్షలు లాభం వచ్చినట్టే. దీపావళి అంటే రోజూ రాదు. ఈ రోజే దొరికినోళ్లను దొరికినట్టు పిండేస్తే సరి. టపాసులకు పెరిగిన ధరలతోమధ్యతరగతి ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బంది పడ్డారు.

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-బంటుమిల్లి : ప్రభుత్వం రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయడానికి వారికి సరిపడా గోనెసంచులు అందుబాటులో ఉంచాలని, విక్రయించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని రైతు సంఘం కృష్ణా జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు అన్నారు. సోమవారం స్థానిక గుండాబతుల ఆంజనేయులు భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యానికి నగదును సుమారు వారం రోజుల లోపు, నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు , కత్తివెన్ను మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పట్టపు యేసు బాబు, బుద్దన బాబితదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి : సిపిఎం

నెహ్రూ చౌక్ లో నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుడివాడ : పాలస్తీన మీద ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అన్నారు. అమెరికన్ సామ్రాజ్యం యుద్ధం మత చర్యలను ఖండిస్తూ గుడివాడ పట్టణం నెహ్రూ చౌక్ లో సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ పాలస్తీన మీద ఇజ్రాయిల్ యుద్ధానికి మద్దతు ఇస్తున్న అమెరికా ఎప్పటినుంచో ఇజ్రాయిల్ పాలస్తీన పౌరులపై దాడులు చేయటం జరుగుతుందన్నారు. యుద్ధ నిబంధనలు కూడా ఉల్లంఘించడం పసిపిల్లలతో పాటు ఆసుపత్రుల మీద దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆ దేశాల మీద పట్టు సాధించడానికి ఇజ్రాయిలు కి యుద్ధ సామాగ్రిని సప్లై చేస్తూ ఆర్థిక సాయం చేస్తున్న అమెరికా దేశం ప్రపంచంలోనే ఈ యుద్ధమాతాన్ని రెచ్చగొట్టే చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే నేడు పాలస్తీన ఎప్పటినుంచో స్వతంత్ర దేశంగా గుర్తించమని తమకి రాజధాని ఏర్పాటు చేయమని ప్రపంచంలో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన చేస్తూనే ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి కూడా ఈ యుద్ధాన్ని ఆపాలి అని అరబ్ దేశాలు కూడా మొత్తుకుంటున్నా ఇజ్రాయిల్ కి అమెరికా సపోర్టు ఇచ్చి తన ఆయుధ సంపదని ఇజ్రాయిల్ కి సప్లై చేసి యుద్ధానికి కారణం అయ్యిందన్నారు. కాబట్టి దీన్ని తీవ్రంగా ఖండిస్తూ యుద్ధ తంత్రాన్ని, యుద్ధంలో నిబంధనలు కూడా పాటించకుండా అమెరికా చేసే చర్యలను తాము ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులుతమ్మిశెట్టి లక్ష్మణరావు, పి రజిని, సిహెచ్ శివ, కార్పెంటర్స్ నాయకులు భాష, తాజుద్దీన్, రమణ, రెడ్డి నాగరాజు, ఎలీషారావు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఘంటసాల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15 వ తేదీన విజయవాడ లో జరుగనున్న ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఘంటసాల మండలం ఘంటసాల, ఘంటసాల పాలెం, కొత్తపల్లి, తాడేపల్లి, కొడాలి, చిట్టూర్పు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు

వాకా రామచంద్రరావు, యద్దనపూడి మధు, మేడంకి వెంకటేశ్వరరావు, కొండపల్లి శ్రీకాంత్, కలపాల దావీదు, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

ఘనంగా పొట్లూరి పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేస్తున్న పొట్లూరి

ప్రజాశక్తి..గన్నవరం : గన్నవరం ఏఎంసీ మాజీ చైర్మన్, కేసరపల్లి మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు జన్మదిన వేడుకలు దీపావళి పండుగ రోజున అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. చిన్ని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును చెల్లెలు తో కలిసి బసవరావు కట్ చేసి అందరికీ అందరికీ పంచారు. కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, శ్రీ విజయ దుర్గ జ్యువెల్ కౌంటీ సంస్థ ఎం.డి. చలసాని సురేష్, మాజీ వార్డు సభ్యులు రాజులపాటి శ్రీనివాసరావు, ఒకటవ వార్డు సభ్యులు జాస్తి శ్రీధర్, పలువురు ప్రముఖ వ్యాపారులు, రైతులు, రాజకీయ నాయకులు, కేసరపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఆయన ఇంటికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బసవరావు మాట్లాడుతూ.. అభిమానుల మధ్యలో జన్మదినం వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, జీవితంలో ఎంత ఎరిగామనేది ముఖ్యం కాదని ఎంతమంది అభిమానులను సంపాదించుకున్నామనేది ముఖ్యమని పేర్కొన్నారు. తనది సిపిఎం కుటుంబమని అయితే మారిన రాజకీయ పరిణామాల్లో తాను వేరే పార్టీలోకి వెళ్ళినా.. ఎర్ర జెండా యెడల అచెంచలమైన నమ్మకం, విశ్వాసం ఎప్పుడూ ఉంటుందన్నారు. తొలుత తన తల్లి వద్ద నుండి దీవెనలు పొందారు. సోమవారం రాత్రి జ్యువెల్ కౌంటీలో ప్రత్యేకంగా బసవరావు జన్మదిన వేడుకలను ఆర్. ఎస్ ఆధ్వర్యంలో సందడిగా జరిపారు. టపాసులు కాల్చారు. మహిళలు దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధించారు.

'మా ఊరి పొలిమేర-2' సంబరాలు

ప్రజాశక్తి - గుడివాడ : మాఊరి పొలిమేర 2 ఎంతో పెద్ద సంచలన విజయం సాధించిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, ఇప్పటికే డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అందరికీ లాభాల పండుగ పండించిందని డిస్ట్రిబ్యూటర్ నందిపాటి వంశీ అన్నారు. సోమవారం స్థానిక సిధూర థియేటర్‌లో మాఊరి పొలిమేర -2 సినిమా సంబరాలను గుడివాడకు చెందిన సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ తీసుకున్న నందిపాటి వంశీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత విజయోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిపాటి పద్మారెడ్డి, ఐవోబి రవి, థియేటర్ మేనేజర్స్ సురేష్, బొంబై, మోతీలాల్, శ్యామ్, థియేటర్ స్టాఫ్, ప్రేక్షకులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రాన్ని లూటీ చేయడం కోసమే వైసీపీ ప్రభుత్వం మితిమీరిన అప్పులు చేస్తోందని టిడిపి గన్నవరం నియోజకవర్గం ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్, క్రిసిల్ లాంటి సంస్థలు తీవ్రంగా హెచ్చరిస్తున్నా పట్టించుకోకుండా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో డాయిష్ బ్యాంకు ముఖ్య ఆర్థిక వేత్త కౌశిక్ దాస్ తన నివేదికలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో ఏపీ 8వ స్థానం నుంచి 11 వ స్థానానికి పడిపోయిందని చెప్పారు. జగన్ రెడ్డి దోపిడీ, దుబారాల వల్లే నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి దాపురించిందన్నారు.రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై, తలసరి ఆదాయంపై, అప్పులపై తప్పుడు లెక్కలను నిస్సిగ్గుగా పుస్తకాలు వేసి ప్రచారం చేస్తోందని, 2019-20లో వద్ధి రేటు ఎక్కువగా చూపించుకో వడం కోసం టీడీపీ హయాంలో సాధించిన వద్ధిరేటును తారుమారు చేశారన్నారు.

కారు వెనుక కాళీ మందు బాటిళ్లు

గంజాయి బాబుల హడావిడి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రెండవ వార్డు శ్రీనగర్ కాలనీలో ఆర్ఎస్ టవర్స్ కు పక్కనే ఉన్న సిమెంట్ రోడ్డులో ప్రతిరోజు చీకటి పడితే గంజాయి బాబులు హడావిడి చేస్తున్నారు. మద్యం తాగి కాళీ వాటిల్లను రోడ్డుమీద పార వేస్తున్నారు. రాత్రి 7 అయితే ఆ రోడ్డులో మహిళలు తిరగడానికి భయాందోళన చెందుతున్నారు. రిపేరుకు గురైన ఓ కారును రోడ్డుమీద పెట్టగా దాన్ని కేంద్రంగా చేసుకొని గంజాయి బాబులు రగడ సృష్టిస్తున్నారు. పూటుగా మద్యం సేవించి రాత్రి తెల్లవార్లు గొడవ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది యువకులు ఇదే పనిగా వ్యవహారం నడుపుతున్నారని, అటుగా వెళుతున్న ఆడవాళ్ళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని అంటున్నారు. ఎన్నిసార్లు చుట్టుపక్కల వారు వారిని ఇచ్చిన పట్టించుకోవడంలేదని చెప్పారు. నైట్ బీట్ లో పోలీసులు తిరుగుతున్న ఈ గంజాయి బాబులను చూసి చూడనట్లు ఎందుకు వదిలేస్తున్నారనేది వేయి డాలర్ల ప్రశ్న. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి గంజాయి బాబుల సంగతి తేల్చాలని కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక గ్రామానికి చెందిన గోసాల బాల కోటేశ్వరరావు ఇటీవల పక్షవాతానికి గురికాగా విషయం తెలుసుకున్న శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు పాఠశాల నాయుడు రూ 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం శ్యామ్ కిషోర్ ఆ గ్రామానికి వెళ్లి బాల కోటేశ్వరరావు ను పరామర్శించి నగదు సహాయాన్ని అందజేశారు. బాలకోటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని శ్యామ్ కిషోర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాసరావు, ఎండ్రపాటి బసవేశ్వరరావు, ఎంట్ర పా టి రాజులు, గోసాల సుధాకర్‌రావు, దోనే నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్యామ్ కిషోర్‌నాయుడు

మొదటిపేజీ తరువాయి

మింగేసిన మున్నేరు

నందిగామ ఆసుపత్రికి తరలించారు. చేజెర్ల డాని వినిష్ నందిగామ దీక్ష కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. యడవల్లి గణేష్ కంచికచర్ల మండలం కీసరలో ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. జి.సంతోష్‌కుమార్, దండా రవి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. యడవల్లి సిద్ధు ఇంజనీరింగ్ చదువుతున్నాడు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఐతవరంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరామర్శ

నందిగామ ప్రభుత్వాసుపత్రిలో అపస్మారక స్థితిలో ఉన్న ఇద్దరు యువకులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కీసర మున్నేరు చాలా ప్రమాదకరంగా ఉందని.. ప్రవాహం కారణంగా నీటిలో గుంతలు ఎక్కడెక్కడ ఉన్నాయో అర్థం కాని స్థితిలో యువకులు ఈతకు దిగి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను ఆదుకునేలా ప్రభుత్వం నుండి సహాయం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

అధికారుల ధన దాహం వల్లే... : సౌమ్య

యువకుల మృతదేహాలను నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించి మాట్లాడుతూ అధికార పార్టీ నేతల ధన దాహార్తికి కీసర మున్నేరులో మూడు నిండు ప్రాణాలు బలైపోయాయన్నారు. ఇసుక దోపిడీపై పలుమార్లు పోరాటాలు చేసినా అధికారులు సైతం అధికార పార్టీ నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తూ వారికి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు.చ వెంటనే బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ ఇసుకను నిలుపుదల చేయాలన్నారు.

నష్టపరిహారం రూ.25 లక్షలు : సిపిఎం

ముగ్గురు యువకుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువకుల మృతదేహాలను సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఓదార్చారు.

పార్కింగ్ దోపిడీ

రుసుం వసూలు చేశారు. దీనిపై ఆయన విజయవాడలోని కన్జ్యూమర్ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన వినియోగదారుల ఫోరం కోర్టు జరిమానా విధించింది. వినియోగదారుల న్యాయ సహాయంగా వినియోగదారుల కోర్టుకు రూ.లక్ష, ఫిర్యాదుదారునికి రూ.15 వేలు చెల్లించాలని యాజమాన్యాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, సంస్థలు, సినిమా థియేటర్లు, షాపింగ్ మాల్స్, పాఠశాలలు, ఆసుపత్రులలో ఉచిత పార్కింగ్ సౌకర్యాలపై హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని విజయవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులను కోర్టు ఆదేశించింది. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్ థియేటర్లు, సినిమా థియేటర్లు, సినిమా ప్రేక్షకులు, ప్రజల నుంచి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

గతంలోనూ...

గతంలోను ఇదే మాదిరిగా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్ట విరుద్ధంగా పార్కింగ్ రుసుంను వసూలు చేశారని శ్యామ్ సుందర్ అనే వినియోగదారుడు 2019 ఫిబ్రవరి 22న కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఆర్ మాధవరావు పార్కింగ్ వసూలు చట్ట విరుద్ధమని జరిమానా విధించారు. ఫిర్యాదు దారునికి రూ. 5వేలు, కన్జ్యూమర్ ఫోరమ్ సొసైటీకి రూ. 5లక్షలు జరిమానా కింద చెల్లించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. దీంతో పాటుగా చట్ట పరంగా వినియోగదారులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా జాయింట్ కలెక్టర్‌ను న్యాయమూర్తి ఆదేశించారు. కోర్టు ఆదేశాలు అమలు చేయడంలో యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేనేజ్‌మెంట్‌లతో అధికారులు కుమ్మక్కై కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారని పలువురు ఆక్షేపిస్తున్నారు.

మున్నేరులో మృత్యుఘోష

- అక్రమ ఇసుక తవ్వకాలతో గోతులు
- ఏటా పదుల సంఖ్యలో గల్లంతు
- పట్టని పాలకులు, అధికారులు
- ఇసుక అక్రమ తవ్వకాల్లో ఎవరి వాటా వారిదే!

ప్రజాశక్తి-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో కృష్ణానది, మున్నేరు అమాయకుల పాలిట మృత్యుకుహాలుగా మారాయి. గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కష్ణానది, మున్నేరులో జరిపే ఇసుక దోపిడీ వల్ల మృత్యుఘోష వినిపిస్తూనే ఉంది.నదుల్లో ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడ్డ గోతుల్లో చిన్నారులు, అమాయకులు బలవుతున్నారు. ఏటా ఈ ప్రాంతంలో కష్ణా నది, మున్నేరులో పదుల సంఖ్యలో గల్లంతవుతున్నారు . అయినా ఇసుక అక్రమ తవ్వకాలను నిరోధించేవాడే లేడా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఏ పాలకుడైతేనేమి, అధికారంలోకి రాగానే వారి కన్ను పడేది ముందుగా కృష్ణా నది, మున్నేరులో ఎలా ఇసుక అక్రమంగా తవ్వి కోట్లు గడించాలా అనే అని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత పాలకులు ఇసుక అక్రమ తవ్వకాలు జరిపారని గగ్గోలు పెట్టిన వారే, ప్రస్తుతం అధికారంలోకి వచ్చి , గతం కన్నా పాతిక రెట్లు ఇసుక అక్రమ తవ్వకం దారులకు ప్రత్యక్షం గా, పరోక్షంగా సమకరించి, నదుల్లో ఇసుక దోపిడీ పాపంలో భాగస్వాములేనని ప్రజలు వివరిస్తున్నారు. అలాంటిదే సోమవారం కంచికచర్ల మండలం కీసర మునేటిలో సరదాగా ఈతకు దిగిన 5 గురు యువకుల్లో, 3 గురు గల్లంతైన విషాద సంఘటన. నందిగామ నియోజకవర్గంలో కంచికచర్ల, చందర్లపాడు, మండలాల పరిధిలో కష్ణానదిలో, నందిగామ, వీరులపాడు మండలాల పరిధిలో మునేరు, వైరా, కట్టలేరు లో ఇసుకకు కొదవ లేదు. రెండు దశాబ్దాల క్రితం వరకు ఇసుక సామాన్యులకు అందుబాటులో ఉండేది. 1999 నుండి ఇసుకకు డిమాండ్ ఏర్పడింది. అందులో ఈ ప్రాంతంలో నదుల్లో ఇసుక నిర్మాణానికి బాగుంటుందని పేరు. దీంతో అప్పటినుండి కష్ణా నది ఇసుక దోపిడీ వల్ల ఎలా డబ్బు సంపాదించాలో నందిగామ ప్రాంతం నుండి లోకానికి తెలిసింది. అప్పటి నుండి ఇసుక అక్రమ తవ్వకాలు నేటి వరకు యధేచ్ఛగా సాగుతున్నాయి. ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు వారి బినామీల ద్వారా ఇసుక టెండర్లు దక్కించుకొని, అనుమతులకు మించి నదుల్లో ఇష్టారీతిన తవ్వకాలు జరిపి, కోట్లు గడిస్తూ, తద్వారా వచ్చిన డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా చెలామణి అవుతున్నారు. కష్ణానదిలో, మున్నేరు లో జెసిబి తో దాదాపు గా 10 అడుగుల మేర గుంటలు పెట్టి తవ్వకాలు జరుపుతున్నారు. అలా ఏర్పడిన గుంటల్లో పడి అమాయకులు బలవుతున్నారు. 2005 ల కంచికచర్ల మండలం కీసర మునేటిలో పిక్నిక్ కు వచ్చిన విజయవాడ రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు సరదాగా నీటి గుంటల్లోకి దిగి 16 మంది గల్లంతయ్యారు. అప్పటినుండి ఈ ప్రాంతంలో ఏటా పదుల సంఖ్యలో అమాయకులు గల్లంతవుతున్నారు. 2012 లో కష్ణా నదిలో ఈతకు వెళ్లి 4 గురు మతి చెందారు. తీర ప్రాంతంలో పశువుల కాపరులు, పొలం నుండి ఏటిలో నీటి పాయగుండా నడిచి వచ్చే వారు మత్యువాత పడుతునే ఉన్నారు. 2012 లో చందర్లపాడు మండలం ఏటూరు వద్ద 5 గురు విద్యార్థులు, వీరులపాడు మండలం పల్లెంపల్లి వద్ద మున్నేరు లో పడి 4 విద్యార్థులు గల్లంతయ్యారు. ఈ ఏడాది మే నెలలో కంచికచర్ల మండలం గని ఆత్కూరు వద్ద ఇసుక గోతుల్లో పడి పరిటాలకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. సోమవారం నందిగామ మండలం ఐతవరం గ్రామానికి చెందిన 5 గురు విద్యార్థులు శెలవు దినం కావటంతో సరదాగా ఈతకు దిగి ముగ్గురు గల్లంతవుతున్నారు. ఇలాంటి సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లలు. ప్రమాద వశాత్తూ ఇసుక తవ్వకాలు వల్ల నీటి గుంటల్లో పడి అమాయకులు మతి చెందినప్పుడు, మత దేహాలను సందర్శించి నివాళులు అర్పించి, ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని బాధిత కుటుంబాల ముందు మొసలికన్నీరు కార్చే ప్రజాప్రతినిధులు, మరుసటి రోజు నుండే ఇసుక అక్రమ తవ్వకాల్లో వాటాలు పంచుకుంటారని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మేల్కొని కష్ణానది, మున్నేరు లలో జరిగే ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపి, అమాయకుల ప్రాణాలు నదుల్లోని నీటి గుంటల్లో గల్లంతు కాకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డులు ఎక్కడ?

మున్నేరులో నీరు ప్రవహించే పాయలో ప్రమాదం జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు లేకపోవటం వల్ల తరచూ ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతై అనేక బలవుతున్నారు. నందిగామ నియోజకవర్గం పరిధిలో మున్నేరు, వైరా, కట్టెలేరుతో పాటు కృష్ణానదిలో అక్రమ ఇసుక తవ్వకాల వల్ల నీటి పాయలు దిశ మారాయి. ఇసుక తవ్వకాల వల్ల ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతల్లో నీరు నిల్వ చేరి పారుతుంది. వాస్తవానికి ఇసుక తవ్వకాలు జరిపిన ప్రాంతంలో నీటి పాయ వద్ద గుంతలు ఎంత లోతు ఉంటాయో తెలియదు. ఈ ప్రాంతం లో పశువుల కాపరులు, యువకులు తరచూ పండుగల సమయంలో, కార్తీక మాసంలో సరదాగా ఈత కోసమని నదిలోకి దిగుతుంటారు. అలా సరదాగా నదిలోకి దిగగానే ఇసుక గుంతల్లో కూరుకు పోయి గల్లంతై మత్యు వాత పడుతున్నారు. ఈ ప్రాంతంలో కష్ణా నది, మున్నేరు లో జరిగే ప్రమాదాలన్నీ ఇలాంటివే. ఒకసారి ప్రమాదం జరిగినప్పుడు అధికారులు అప్రమత్తమై, ప్రమాదం జరిగే ప్రాంతాలను గుర్తించి, హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేస్తే, అటువైపు ఎవరు వెళ్ళారని ప్రజలు అంటున్నారు. గత పదేళ్లకు పైగా తరచూ ఇలాంటి ప్రమాదాలు జరిగే అమాయకులు బలౌతున్నా సంబంధించిన అధికారిక యంత్రాంగం, హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయకపోవటం లో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. కీసర వద్ద మునేటిలో సోమవారం ఈత కోసం యువకులు దిగిన ప్రదేశం లో గతంలో అనేక మంది మతి చెందారు. ఇప్పటివరకు ఈ ప్రదేశం లో అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని, ఒకవేళ అక్కడ హెచ్చరిక బోర్డు ఉంటే, యువకులు దిగి ఉండేవారు కాదని పలువురు అంటున్నారు. హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయటంలో రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వీడాలని ప్రజలు కోరుతున్నారు.

ఇసుక తవ్వకాలే కారణమా?

ప్రజాశక్తి-నందిగామ: కీసర మున్నేరులో ఇసుక అక్రమ తవ్వకాలు వల్లే ప్రమాదాలకు కారణమని తెలుస్తోంది. గతంలో విజయవాడ రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు ఇదే స్పాట్లో మునేటిలో గల్లంతై సుమారు పన్నెండు మందికి పైగా మృతిచెందారు. 2009లో నందిగామ చైతన్య కాలేజి విద్యార్థులు ఐదుగురు ఏటూరు కృష్ణానదిలో ఈతకు వెళ్లి గల్లంతై మృతిచెందారు. నేడు కీసర మున్నేరులో సరదాగా ఈతకు దిగి నందిగామ మండలం ఐతవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు దుర్మరణం చెందటం విషాదం నింపింది. ఇసుక గోతులు పడ్డ వైపు నదిలో నీటి ప్రవాహం దిశమారి, గుంతలున్న చోట ఎక్కవ నీరు ప్రవాహం ఉంటుంది. అయితే ప్రస్తుతం ప్రమాదం జరిగిన ప్రదేశంలో, ఎవరి హయాంలో జరిగిన ఇసుక తవ్వకాలు వల్ల గుంతలు ఏర్పడ్డాయని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎదురు దాడి చేశారు. ఇక నుండి నియోజకవర్గంలో ఎక్కడా ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎవరూ హామీ ఇవ్వడం లేదు. ప్రస్తుతం ప్రమాదం జరిగిన ప్రదేశంలో 2005 కు ముందు జరిగిన ఇసుక తవ్వకాలు వల్ల ఏర్పడ్డ గుంతలు కావచ్చు... కానీ ఈ ఏడాది మే నెలలో కృష్ణానదిలో గని ఆత్కూరు వద్ద ఇసుక తవ్వకాలు వల్ల ఏర్పడ్డ గుంతల్లో పరిటాలకు చెందిన ఇద్దరు మృతిచెందారు. ఆ గుంతలు ఎవరి హయాంలో జరిగాయని ప్రజలు అంటున్నారు. ఇక ముందు అయినా కృష్ణానది, మున్నేరులలో ఎక్కడా ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, VIKARAM KUMAR JAIN, (Old Name), Resident of D.No.11-40-22/B, Pulipati Vari Street, One Town, Vijayawada, NTR, Andhra Pradesh-520001. My Name has been changed to **VIKRAM KUMAR JAIN (New Name).** Here after my name is known as **VIKRAM KUMAR JAIN.**

CHANGE OF NAME

I, MANDADI SATHEESH, (Old Name), Resident of D.No. 7-64, One Centre, Gollapudi, Vijayawada Rural, NTR, Andhra Pradesh - 521225. My Name has been changed to **SATISH BORRA (New Name).** Here after my name is known as **SATISH BORRA.**

ప్రకటన

నా క్లయింట్ బొట్టా సుబ్బారెడ్డి గారి కుమారుడు బొట్టా ప్రభాకరరెడ్డి గారు డోర్ నెం.32-4-12 రు, శ్రీహరిరావు వీధి, ప్రజాశక్తి నగర్, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా వాస్తవ్యులు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ ది.05-11-2023 తేదీన మొఘల్‌రాజ్ పురం, పి.బి.సిద్ధార్ద్ కాలేజి వద్ద బస్సు ఎక్కుతుండగా వారి బ్యాక్ నుండి ఇంటి దస్తావేజులు బొట్టా సుబ్బారెడ్డి గారి భార్య బొట్టా సీతామహలక్ష్మి గారు డోరు నెం.32-4-12రు, శ్రీహరిరావు వీధి, ప్రజాశక్తి నగర్, విజయవాడ వారి నుండి దఖలు చేసిన స్థిరాస్థి తాలూకు శ్రీ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు 1వ పుస్తకం 1012వ వాల్యూం 351 లగాయితు 352 పుటలలో దస్తావేజు నెం.1285/1966 రుగా రిజిష్టరు కాబడిన లింక్ డాక్యుమెంట్స్ జారిపడిపోయినవి. కావున అవి ఎవ్వరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సులో అప్పగించిన యెడల తగిన పారితోషికము ఇవ్వగలరు. అట్లు కాకుండా సదరు దస్తావేజులతో ఏ విధమైన లావాదేవీలు జరిపిన యెడల, సదరు లావాదేవీలు మా క్లయింట్ ను బైండ్ చేయజాలవని, వారిపై చట్టప్రకారం తగిన చర్య తీసుకోగలరని యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
యమ్.రామ్‌నాథ్, అడ్వకేట్,
డోర్.నెం.29-1-21, శేషాద్రి శాస్త్రి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-2
సెల్ నెం.9440150556.

ప్రకటన

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, గుడివాడ

O. S. NO. 91/2022

బిట్వీన్ :
అట్లూరి వెంకట సుబ్బారావు, తండ్రి వెంకట నారాయణ, హిందూ, 62 సంవత్సరములు, విశ్రాంత ఉపాధ్యాయుడు, నివాసము ఇంటి నెంబర్ 17-32-1, కోటిరెడ్డి పేట, చల్లపల్లి రోడ్డు, పామర్రు గ్రామము మరియు మండలం, కృష్ణాజిల్లా. ...వాది

మరియు

కొమరవోలు పవన్ కుమార్, తండ్రి రవీంద్ర రావు, కేర్ అఫ్ పొట్లూరి రామశాస్త్రులు, 36సంవత్సరములు, ప్రైవేటు ఉద్యోగి, రేషన్ డిపో ఎదురుగా, కొమరవోలు ఆర్చిదగ్గర, కొమరవోలు గ్రామం, పామర్రు మండలం, కృష్ణాజిల్లా. .... ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై నెంబరు దావాలో ప్రతివాది యొక్క హాజరు నిమిత్తం ది.04-12-2023 వ తేదికి వాయిదా వేసియున్నారు. అందువలన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం.10-30 నిముషములకు ప్రత్యక్షముగా గానీ, ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై తమ అభ్యంతరములు తెలియచేసుకోవలెను. లేనిఎడల మీ పరోక్షములో విచారణ జరిపి తీర్మానించబడునని తెలియ చేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది. 04-12-2023
గుడివాడ, **M.V.P.శంకర రావు**
ది.13-11-2023. **అడ్వకేట్, గుడివాడ**
సెల్ నెం. 94418 33448

Before The 1st Addl Motor Accident Claims Tribunal, Nellore

M.V.O.P.No. 146 / 2021

1. Gundla Lalitha
2. Gundla Vidyadhar Reddy - Claimants
Vs
1. Guntupalli Venkata Gandhi
and 2 others - Respondents

Notice to 1 st Respondent

Guntupalli Venkata Gandhi,
(Owner of Lorry) S/o **Ramanaiah,**
Residing at H.No. 4-462,
Near Kakatiya Cement Road,
Mukteswara Puram, Jaggayyapeta,
Krishna District.

పై నెంబరు కేసులో పిటిషనరులు మీమీద యాక్సిడెంటు నష్టపరిహారము కోరుతూ **M.V.O.P.146/2021** పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే6-12-2023**దిన వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వై.రమేష్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి : టిడిపి

మచిలీపట్నంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అవనిగడ్డలో మాట్లాడుతున్న మండలి వెంకట్రావ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రంలోని బీసీలు దశాబ్దాల క్రితం పరిస్థితులకు దిగజారిపోయారని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం బీసీ నాయకులు పేర్కొన్నారు. బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహం' కార్యక్రమ సన్నాహక సమావేశంలో భాగంగా ఈ నెల 15 వ తారీఖున మచిలీపట్నం లలితా కన్వెన్షన్ లో నిర్వహించు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలనీ కోరుతూ సోమవారం పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో రూపకల్పలో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే లక్ష్యంగా ఈ స మావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో సగానికి పైగా జనాభా కలిగిన బీసీలు ఇంకా రెండో శ్రేణి ప్రజలుగా మాత్రమే ఉండడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల బోస్, రాష్ట్ర సాధికార సంఘ కన్వినర్లు రాళ్లకోట్టు రాము, అక్కు మహంతి రాజా, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లంకే నారాయణ ప్రసాద్, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మచిలీపట్నం నీలి మ కన్వెన్షన్ సెంటర్లో జరిగే బీసీల రౌండ్ టేబుల్ సమావేశానికి అవనిగడ్డ నియోజకవర్గం నుండి బీసీలందరూ కదలి వెళ్లాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్ పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన నుండి బీసీలను అణగదొక్కుతున్నది అన్నారు. బీసీ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులను చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గంలో ఆరు మండలాల నుండి బీసీ నాయకులు కార్యకర్తలు తల్లి రావాలని వెంకట్ రామ్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు, రావి నాగేశ్వరరావు, బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలో దీపావళి వేడుకలు అత్యంత వైభంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుండి మందుగుండు సామాన్ల షాపులు కళకళలాడాయి. గుడివాడలో జరిగిన దీపావళి సంబరాలలో చిన్నారులు, పెద్దలు, యువత టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం : జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఈనెల 14 వ తేదీ నుండి 20 తేదీ వరకు స్థానిక గ్రంధాలయం లో విద్యార్థులు, ప్రజలుతో ఘనంగా జరిపించాలని జడ్పిటిసి ఏఈ రాణి చెప్పారు. సోమవారం వారోత్సవాల వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. .ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలు అని ఇవి ప్రతి గ్రామంలో ఉండవలసినవి అని స్వాతంత్ర్యానికి పూర్వమే మన రాష్ట్రంలో గ్రంధాలయోద్యం పెద్ద ఎత్తున జరిగిందని అన్నారు. పురుషోత్తపట్నం లైబ్రేరియన్ కపానందం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : కష్ణాజిల్లా ద్వితీయ శ్రేణి శాఖ గుడ్లవల్లేరు గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాల అధికారిని టి వాణి తెలిపారు. ఈ వారోత్సవాలను ఎంపీపీ కొడాలి సురేష్ , ఎంపీడీవో దారపు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఏజీఎల్ నరసింహారావు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, దేశభక్తి గేయాలు, చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా 20 తారీకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు చివరి రోజు అందిస్తామని తెలిపారు. **ప్రజాశక్తి ఘంటసాల** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 56వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నేటి నుంచి వారం రోజులపాటు ఘంటసాల మండల పరిధిలోని ఘంటసాల, కొడాలి, శ్రీకాకుళం శాఖ గ్రంథాలయాలలో నిర్వహించే కార్యక్రమాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఎం సుబ్బారావు శాఖ గ్రంథాలయ అధికారి కొడాలి, ఎం శరత్ కుమార్ గ్రంథాలయ అధికారి ఘంటసాల, శ్రీకాకుళం గ్రంధాలయ అధికారి డి సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ చిత్రలేఖనం పలురకాల ఆటల పోటీలు ప్రతిరోజు నిర్వహించబడనని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

బెల్ట్‌షాపుల జోరు

నందిగామలో అక్రమ మద్యం

ప్రజాశక్తి-నందిగామ : జిల్లాలో పలుచోట్ల మద్యం బెల్ట్ షాపులు పుట్టకొక్కులుగా పుట్టు కొస్తున్నాయి. బెల్ట్ షాపులు తొలగిస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు కంటి తుడుపు చర్యగానే కనిపిస్తున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా మద్యం దొరుకుతుంది. కూలింగ్ షాపులు, హెూటల్స్, గృహాలు, బడ్డీ కొట్లు పలుచోట్ల మద్యం అందుబాటులో దొరుకుతున్న అధికారులు పట్టించుకో వడం లేదు. నందిగామ మండలంలో పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు కుటీర పరిశ్రమలు లాగా విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం సరిహద్దుగా ఉండడంతో మధిర, బోనకల్లు తదితర మండలాల నుండి తెలంగాణ మద్యం నందిగామ మండలంకు విచ్చలవిడిగా తరలివస్తున్నది. ప్రభుత్వ దుకాణాల నుండి కూడా మద్యం సీసాలు గ్రామాలకు తరలిపోతున్నాయి. ప్రభుత్వ దుకాణాలు అందించే ప్రతి మద్యం సేసా పై బార్ కోడ్ స్టిక్కర్ ఉంటుంది. ఈ స్టిక్కర్ స్కాన్ చేస్తే ఆ సీసా ఏ దుకాణం నుంచి వచ్చిందో తెలుస్తుంది. అయితే కొంత మేరకు కట్టడి అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు స్టిక్కర్ తొలగించి బయటికి పంపిస్తున్నారు. దీంతో అధికారులకు ఏ దుకాణం నుంచి వచ్చిందో గుర్తించడం కష్టంగా ఉంది. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నిబంధన విరుద్ధంగా మద్యం బెల్ట్ షాపులను నిర్వాహకులకు విక్రయిస్తున్నారు. ఒక్కొక్క మద్యం సీసా నుండి పది రూపాయల అదనంగా సూపర్వైజర్లు అనధికారికంగా వసూలు చేస్తున్నారని సమాచారం. తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న తిరువూరు , నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలకు సమీప దుకాణాల నుంచి తెలంగాణ మద్యం తీసుకొచ్చి అడ్డగోలుగా విక్రయిస్తున్నారు. నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో దళితవాడ, సుగాలీ తండా ఏ కాలనీ, బి కాలనీలో తెలంగాణ మద్యం ఇష్టానుసారంగా అమ్ముకుంటూ మద్యం వ్యాపారులు పేద ప్రజల రక్తం పిలుస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. దాములూరు, గొల్లమూడి, రుద్రవరం, జొన్నలగడ్డ , రామిరెడ్డిపల్లి కొండూరు , మాగల్లు, పల్లగిరి రాఘవపురం తదితర ఏటిపట్టు పాటి గ్రామాల్లో తెలంగాణ మద్యం విచ్చలవిడిగా దొరుకుతుంది. నందిగామ పట్టణం రైతు పేట సెంటర్ , నారాయణ స్కూల్ కాంప్లెక్స్ ఎదురుగా బడ్డీ కోట్లు మద్యం బెల్ట్ షాపులు నడుస్తున్నాయి . పాత బస్టాండ్, బీసీ కాలనీ, హరిజనవాడ, జానకిరామ్ కాలనీ, వాళ్ళు ఏరియాలో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. మద్యం బెల్ట్ షాపులు వెనక అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నాయకులు సిండికేట్ గా మారి వ్యాపారం చేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి .

కాసులకు కక్కుర్తి... కేసులు నామమాత్రం

గ్రామాల్లో అనధికార బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్న ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు పట్టించుకోవడంలేదు. నిద్రమత్తులో జోగుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ బెల్ట్ షాపులు నియంత్రణపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పూర్తిగా చేతులెత్తేశారు. పోలీసులకు ఈ కేసులు అప్పజెప్పడంతో ఉదాసీన వైఖరి అవలంబి స్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కేసులు నామమాత్రంగా కట్టి బెల్ట్ షాపులు నిర్వాహకులు దగ్గర మామూళ్ళు తీసుకుంటున్నారని పోలీసు వారిపై కూడా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బెల్ట్ షాపుల నిర్వహణ వ్యాపారాన్ని బట్టి వారం నుండి నెల రోజుల్లోపు మామూలు తీసుకుంటున్నారని ఆరోపణలు గ్రామస్తులు నుండి వ్యక్తమవుతున్నాయి. మామూళ్ళు ఇవ్వని బెల్ట్ షాపులు వ్యాపారులపై కేసులు కట్టి ఇబ్బందులు పెడుతున్నారని మరి కొంతమంది ఆరోపిస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో అక్రమ మద్యం వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మద్యం బెల్ట్ షాపులు నియంత్రించాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని మహిళా సంఘాల నాయకులు పలువురు పేర్కొంటున్నారు.

గుణదల మేరిమాత ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

- ఫిబ్రవరి 9 నుండి మూడు రోజుల పాటు నిర్వహణ
- ఉత్సవాలకు వాటికన్ పోప్, భారత రాయబారి రాక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే గుణదల మాత శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని బిషప్ జోసెఫ్ రాజారావు అన్నారు. గుణధల మేరిమాత పుణ్యక్షేత్రం నందు ఉత్సవాల ఏర్పాట్లపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ ఈసారి నిర్వహించే గుణధల మాత మహెూత్సవాలకు ముఖ్య అతిధిగా వాటికన్ పోప్ భారత్ రాయబారి అపోస్థలిక్ నూన్షియో హాజరవుతారని తెలిపారు. గుణధల మాత శతాబ్ది వేడుకలకు చిహ్నంగా 3500 మంది యాత్రికులు ఒకేసారి పూజా కార్యక్రమాలు తిలకించే విధ:గా కొత్తగా చర్చి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పుణ్యక్షేత్రం అభివృద్ధికి గత బిషప్‌లు, గురువుల కృషి ఎంతో ఉందన్నారు. వారందని కృషి ఫలితంగా గత సెప్టెంబరు 13వ తేదన శతాబ్ధి ఉత్సవాలను అంగరంగవైభవంగాప్రారంభించి జరుపుకోవడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా శతాబ్ధి ముగింపు ఉత్సవాలు నిర్వహించడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. శతాబ్ధి ఉత్సవాలకు వివిధ ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ సమన్వయంతో పని చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. గుణధల మాత ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలిరావడం జరుగుతుందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కమిటీల సభ్యులకు బిషప్ సూచించారు. వికార్ జనరల్ ఫాదర్ యం.గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి జయరాజు మాట్లాడుతూ ఉత్సవాల కమిటీ సహకారంతో ప్రభుత్వ అధికారుల సూచనలతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. గత సెప్టెంబరు శతాబ్ధి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా గుణదల లూర్ధుమాత స్వరూపంతో ప్రచార రథం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈప్రచార రథం ఇప్పటికీ విజయవాడ కతోలిక పీఠం పరిధిలోని అన్ని విచారణలో పర్యటిస్తూ ముందుకు సాగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో విజయవాడ కతోలిక పీఠం పొక్రెయిటర్ ఫాదర్ బి.ఆనంద్, ఫాదర్ పి.కె. జోసఫ్, ఫాదర్ జి.మైఖేల్, ఫాదర్ వల్లే జోజిబాబు గుణదల విచారణ కౌన్సిల్ ప్రెసిడెంట్ నువ్వుల విజయకుమార్ తదితర గురువులు పాల్గొన్నారు.

వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేయాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి-గన్నవరం : మాదిగల పట్ల బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మరోసారి రుజువయిందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లో జరిగిన ఎంఆర్‌పిఎస్ విశ్వరూప మహాసభకు హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ బి సి డి వర్గీకరణ గురించి స్పష్టమైన ప్రకటన చేస్తారని యావత్ మాదిగలు ఉత్కంఠగా ఎదురు చూస్తే, ఏ మాత్రం ఉపయోగం లేని ప్రకటన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే డిశంబరు 4వ తేదినుండి 22వ,తేది వరకు జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మాయమాటలతో మోసం చేయకుండా మాదిగలకు న్యాయం చేయాలన్నారు.

తోపుడు బండి అందజేస్తున్న జయప్రకాష్

యలమంచిలి జయప్రకాష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేద ప్రజల సంక్షేమానికి యలమంచిలి నారాయణరావు ఛారిటీస్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వైసిపి నేత దేవినేని అవినాష్ పేర్కొన్నారు. వైఎన్ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని దీపావళి సందర్భంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, పేద మహిళలకు కుట్టు మిషన్లు, పేద రజకులకు ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైసిపి నేత దేవినేని అవినాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జయప్రకాష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడారు. చారిటీస్ చైర్మన్ జయప్రకాశ్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. చైర్మన్ ఎలమంచిలి జయప్రకాష్ మాట్లాడుతూ తమ ఛారిటీ ఆధ్వర్యంలో పేద ప్రజలను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్లచల్లారావు, కార్పొరేటర్లు కలపాల అంబేద్కర్, గల్లా రవి, రెహానా నాహిద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

ఘనంగా శ్రీరామ్ స్కూల్ చిల్డ్రన్స్ డే వేడుకలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. శ్రీరామ్ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉండటం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. శ్రీరామ్ స్కూల్ చిల్డ్రన్స్ డే వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం శ్రీరామ్ హై స్కూల్ చిల్డ్రన్స్ డే వేడుకలు కోలాహలంగా సాగాయి. ఈ వేడుకలకు సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు అమ్మఒడి పథకం, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎంఎల్‌సి రూహుల్లా, డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీ శైలజ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ్ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల అధినేత బోని సురేష్ కుమార్ మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా తమ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు.

బుల్లెట్ బైక్ చోరీ

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ భారత టాకీస్ సెంటర్లో రాత్రి దాసరి సత్యంకు చెందిన బుల్లెట్ బైక్ చోరీ గురైంది. బుల్లెట్ బైక్ విలువ రూ.2.50 లక్షలు వుంటుందని బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నందిగామ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అండర్ -19 స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల రెజ్లింగ్

బాలికల ఓవరాల్ ఛాంపియన్ కృష్ణా

బాలుర ఛాంపియన్ నెల్లూరు జట్టు కైవసం

కప్ గెలిచిన జట్టు

ప్రజాశక్తి హెల్త్ - యూనివర్సిటీ : రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జిఎఫ్,ఎపి) అంతర్ జిల్లాల అండర్ – 19 బాలికల ఫ్రీ స్టైల్ రెజ్లింగ్ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను ఆతిథ్య కృష్ణా జిల్లా జట్టు కైవసం చేసుకుంది. అలాగే బాలుర చాంపియన్‌షిప్‌ను చిత్తూరు జట్టు కైవసం చేసుకోగా, బాలుర గ్రీకో రోమన్ ఛాంపియన్‌షిప్‌ను నెల్లూరు జట్టు దక్కించుకుంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ), ఆంధ్రప్రదేశ్ సహకారంతో కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ – 19 బాల బాలికల రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ ఆదివారం రాత్రి ముగిసింది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి సుమారు 320 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో అన్ని జిల్లాల క్రీడాకారులు గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. ఈ టోర్నమెంట్‌లో అండర్ – 19 బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో కృష్ణాజిల్లా జట్టు రెండు బంగారు పతకాలు, ఒక రజత పతకంతో పాటు ఐదు కాంస్య పతకాలను సాధించి 145 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా జట్టు మూడు బంగారు పతకాలు, రెండు కాంస్య పతకాలతో 105 పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. బాలుర గ్రీకో రోమన్‌లో నెల్లూరు జిల్లా క్రీడాకారులు రెండు బంగారు, రెండు రజత, మూడు కాంస్య పతకాలతో 135 పాయింట్లను సాధించి ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నారు. ఆతిథ్య కృష్ణాజిల్లా బాలికల జట్టు సాధించిన రెండు బంగారు పతక గ్రహీతలు నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కావడం విశేషం. ముగింపు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటివి రమణ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు పతకాలను బహుకరించి ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలన్నారు. స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల క్రీడా పోటీలకు నున్న ఆతిథ్యం ఇవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నున్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి నరెడ్ల సత్యనారాయణరెడ్డి, పోటీల పరిశీలకుడు భూషణం, వ్యాయామ అధ్యాపకులు టి.విజయ వర్మ, టి.శ్రీలత, ఎంవిఎస్ ప్రసాద్, జి.రాంబాబు,. కృష్ణాజిల్లా జట్టు కోచ్ భార్గవ్ పాల్గొన్నారు.

నేడు మధుమేహంపై అవగాహన : డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ నెల 14న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వీజీఆర్ డయాబెటిస్ స్పెషాలిటీస్ హాస్పటల్ అధినేత డాక్టర్ కె.వేణుగోపాలరెడ్డి (వీజీఆర్) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీజీఆర్ డయాబెటిస్ ఎడ్యుకేషనల్ అండ్ అవేర్నెస్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గడచిన రెండు దశాబ్దాలుగా మధుమేహ వ్యాధిపైన నిరంతరం పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఇప్పటివరకు 10లక్షల మంది విద్యార్థుల్లో మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ ఏడాది ప్రత్యేకంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 500 పాఠశాలలు నుండి 55 వేల మంది విద్యార్థులు మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణ, జీవనశైలిలో మార్పులు గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. వీజీఆర్ డయాబెటిస్ స్టూడెంట్ బుక్‌లెట్, వీజీఆర్ డయాబెటిస్ పేషెంట్ గైడ్ పుస్తకాలను రచించి దాదాపు 8.5లక్షల పుస్తకాలను సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు, ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. సిద్ధార్థ ఆడిటోరియంలో 14న సాయంత్రం 4:30గంటలకు జరగబోయే మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సుకు సంబంధించి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య, ప్రముఖ సినీ నటుడు, పద్మశ్రీ కన్నెగంటి బ్రహ్మానందం, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో 3వేల మంది విద్యార్థులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేస్తారని పేర్కొన్నారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తారని డాక్టర్ వీజీఆర్ వెల్లడించారు.

దుర్గగుడిలో దీపావళి శోభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో దీపావళి పండుగ శోభ వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఆదివారం దేవాలయంలో దీపావళి సందర్భంగా పూజాధికాలు నిర్వహించి దీపాలంకరణ చేశారు. అనంతరం చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు టపాసులు కాల్చి దీపావళి పండుగ నిర్వహించారు. దీపావళి సందర్భంగా ఆదివారం శ్రీ అమ్మవారి ప్రధానాలయంలో సాయంత్రం 5 గంటలకు ధనలక్ష్మి పూజ (దేవస్థానం తరపున మాత్రమే) శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ అమ్మవారికి పంచహారతులు సేవ నిర్వహించిన అనంతరం సాయంత్రం 7 గంటలకు ప్రధానాలయ, ఉపాలయములు కవాటబంధనం (తలుపులు మూసివేశారు) చేశారు. శ్రీ అమ్మవారి ప్రధానాలయం, ఉపాలయాలు, ప్రాంగణములన్నీ దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొని దీపములు వెలిగించి బాణసంచాలు వెలిగించారు. మరలా తిరిగి 13వ తేదీ సోమవారం ఉదయం యథావిధిగా శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.

దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్

దీపావళి పండుగను పురస్కరించుకుని శ్రీ దుర్గమ్మ దర్శనానికి పలువురు ప్రముఖులు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్ కుటుంబ సభ్యులతో ఆదివారం విచ్చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కెవిఎస్ కోటేశ్వరరావు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్‌తో పాటుగా ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి పి చంద్రశేఖర్ ఉన్నారు.

జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్‌ను ఆశీర్వదిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు

దుర్గమ్మ దర్శనార్థం విచ్చేసిన మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి

శ్రీ అమ్మవారి దర్శనార్థం మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం విచ్చేశారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ అధికారులు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కెవిఎస్ కోటేశ్వరరావు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

సెమీఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు స్క్రీన్లు ఏర్పాటు

ప్రవేశం ఉచితం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే ప్రపంచ కప్ సెమీఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో ఈ నెల 15 మధ్యాహ్నం 1.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు రాష్ట్రంలోని మూడు నగరాల్లో పెద్ద స్క్రీన్లను (ఫేన్ పార్క్‌లను) ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా వైజాగ్ ఆర్కే బీచ్ వద్ద కాళీ మాత టెంపుల్ ఎదురుగా, విజయవాడ ఎంజీ రోడ్డులో ఉన్న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం, వైఎస్సార్ కడపలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లలో ఒక్కో చోట దాదాపు 10 వేల మంది వీక్షించేలా పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేశామని, ఇందులో ప్రవేశం ఉచితం అన్నారు. క్రికెట్ అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో ఫుడ్ కౌంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

దీపావళి స్ఫూర్తితో సమృద్ధి, ఆర్థిక విజయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దీపావళి స్ఫూర్తి సమృద్ధి, ఆర్థిక విజయం వైపు నడిపిస్తుందని ఎన్ఎస్ఈ ఎమ్‌డి సిఇఒ ఆశిష్‌కుమార్ చౌహాన్ అన్నారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రేడింగ్ తమ భాగ స్వామ్య ఆర్థిక ఆకాంక్షలకు నిదర్శన మన్నారు. పెట్టుబడిదారులను నమోదిత మధ్యవర్తులతో మాత్రమే తమ ట్రేడ్ సంబంధిత వ్యవహారాలు చర్చించేలా ఎన్ఎస్ఈ ప్రోత్సహిస్తుందన్నారు. స్టాక్ మార్కెట్ దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఉద్దేశించబడిందని తెలిపారు. డెరివేటివ్స్‌లో రిస్క్ ఎక్కువగా ఉండటంతో రిటైల్ ఇన్వెస్టర్లు డెరివేటివ్‌లలో ట్రేడ్‌ను నివారించాలని తెలిపారు.

ఉమా శంకర్ పట్నాయక్‌కు నివాళి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అఖిల భారత శిష్టకరణం సంక్షేమ సంఘం కోశాధికారి మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు, సంఘ సంస్కర్త, లయన్ గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్ (60) సోమ వారం తెల్లవారు జామున పశ్చిమ నియోజక వర్గంలోని వన్‌టౌన్ పూలబావి వీధిలో గల ఆయన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతివార్త తెలుసుకున్న స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస రావు, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బియస్‌కె పట్నాయక్, రాష్ట్ర టీడీపీ శిష్టకరణ సాధికార సమితి అధ్యక్షుడు అక్కుమహంతీ రాజా, రాష్ట్ర శిష్టకరణ సాధికార సమితి సభ్యులు శ్రీనివాస్ వీణం, వైసీపీ నాయకులు కొనకళ్ళ విద్యాధరరావు, బీసీ ఇంటర్నేషనల్ అసోసియేషన్ చైర్మన్ యన్‌వి రావు, లయన్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ మెంబెర్స్, శిష్టకరణ నాయకులు, పట్నాయక్ భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. మంగళవారం తేదీ అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.